మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

పరిహారం నిల్.. పబ్లిసిటీ ఫుల్!



మొంథా బాధితులకు ఏడాదైనా పరిహారం ఏదీ?

చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 17 తుపాన్లు,వాయుగుండాలు,అల్పపీడనాలు ఏర్పడ్డాయని, వాటిలో ఏడు సందర్భాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయినా తగినపరిహారంఅందలేదనివైయస్సార్‌సీపీధ్వజమెత్తింది. గత ఏడాది అక్టోబరులో మొంథా తుపాను కారణంగా దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగితే, ప్రభుత్వందాన్ని 4లక్షల ఎకరాలకేకుదించింది.రైతులకు దాదాపు రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాల్సి ఉన్నా ఏడాది గడిచినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గత తుపాను పరిహారమే ఇవ్వని ప్రభుత్వం.. ఇప్పుడు మరో తుపానులో రైతులను ఎలా ఆదుకుంటుంది? తుపాను వచ్చినప్పుడు ప్రచారం చేసుకోవడం, ఆ తర్వాత బాధితులను పట్టించుకోకపోవడమే చంద్రబాబు పాలనలో ఆనవాయితీగా మారింది.

రైతుల పాలాల్లోకి వెళ్లకుండానే కాకి లెక్కలా?

అర్బుట్ తుపాను ప్రభావంతో మచిలీపట్నం నుంచి విజయనగరం వరకు పంటలకు నష్టం వాటిల్లిందని చెబుతున్నవేపథ్యంలో,ప్రభుత్వం అప్పుడే వ్యవసాయ పంటల నష్టాన్ని 70 వేల ఎకరాలుగా, ఉద్యాన పంటల నష్టాన్ని 10 వేల ఎకరాలుగా చూపడంపై వైయస్సార్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గకముందే, అధికారులు ప్రతి రైతు పొలాన్ని పరిశీలించకముందే నష్టాన్ని ఎలా నిర్ధారిస్తారు? మొంథా తరహాలోనే ఈసారి కూడా నష్టాన్ని తగ్గించి చూపి రైతులకు పరిహారం ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోంది.

ఇప్పుడు బీమాకే మంగళం

వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఈక్రాప్ ఆధారంగా ప్రతి రైతు పొలంలో నష్టాన్ని అంచనా వేసేవారు. దాదాపు రెండు వారాల్లో నష్టం అంచనా ప్రక్రియ పూర్తిచేసి, అదే సీజన్‌లో పరిహారం అందించే విధానం అమలులో ఉండేది. చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను రద్దు చేసి, ఈక్రాప్ వ్యవస్థను నీరుగార్చింది.సకాలంలో పరిహారం అందించే విధానాన్ని దెబ్బతీసింది.

విజయవాడ వరదల్లోనూ ఇదే పబ్లిసిటీ..

2024 సెప్టెంబరులో బుడమేరు వరదలు విజయవాడను ముంచెత్తినప్పుడు దాదాపు 60మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో చంద్రబాబు పొక్లెయిన్లపై వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. చిన్న వ్యాపారులు,చిరుపరిశ్రమలనిర్వాహకులు,వరదబాధితులకు అనేక హామీలు ఇచ్చినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. వరద సహాయక చర్యల్లో సుమారు రూ.500 కోట్ల అవినీతి జరిగింది.కొవ్వొత్తులు,అగ్గిపెట్టెల కోసం రూ.23 కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారు. వరద బాధితులకు ఇచ్చిన హామీల అమలు, సహాయక చర్యల వ్యయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది.

పబ్లిసిటీ పీక్.. పెర్ఫార్మెన్స్ వీక్!

తుపాన్లను అడ్డుకున్నట్లు ప్రచారం చేసుకోవడం కాదు.. తుపానుతో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ బాధ్యత. ఇప్పటికైనా చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్లు కట్టిపెట్టి, క్షేత్రస్థాయిలో సమగ్ర నష్టం అంచనా వేయించాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది. బాధితులకు తక్షణ నగదు సాయం,నిత్యావసర సరుకులు అందించడంతోపాటు పనులు కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకోవాలి. మొంథా తుపాను ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేసి, అర్బుట్ తుపానులో పంటలు నష్టపోయిన రైతులందరికీ పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలి. తుపాను వచ్చినప్పుడు ప్రచారంలో కనిపించడం కాదు.. తుపాను తగ్గిన తర్వాత రైతు పొలంలో, బాధితుడి ఇంటి ముందు ప్రభుత్వం కనిపించాలి. ప్రచారానికి ఖర్చు చేసే శ్రద్ధ పరిహారంపై పెడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది. పబ్లిసిటీతో పంటనష్టం పూడదు.. ప్రచారంతో బాధితుల ఆకలి తీరదు.





తుపాను దెబ్బకు నేలకొరిగిన వరి పంట

- అరకులోయలో భారీ వర్షా లతో చేతికి వచ్చిన పంటకు నష్టం
- ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

అల్లూరి సీతారామరాజు జిల్లా : 'ఆర్నాల్ట్' తుపాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు గిరిజన రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అరకులోయ మండల కేంద్రంలోని బస్కి పంచాయతీ పరిధి దేవరపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట తీవ్రంగా దెబ్బతింది. కోతకు వచ్చిన సమయంలో తుపాను ప్రభావంతో పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంట చేతికి అందే సమయంలో నష్టం వాటిల్లడంతో గిరిజన రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి తగిన పరిహారం అందించడంతో పాటు,బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.